నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
19 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# దర్శిలో 'డాక్టర్ గొట్టిపాటి'దే గెలుపు

**ఓటమి భయంతోనే టిడిపి కార్యకర్తలపై దాడి**

**దర్శి కార్యకర్తల త్యాగాలు మరువలేనివి: అధినేత చంద్రబాబు**

**చంద్రబాబు కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం లో కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపు ఖాయం అని, అందుకు నిదర్శమే పోలింగ్ సరళినేనని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్ మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్‌ని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. విజయమే లక్ష్యంగా మీరు చేసిన కృషి అభినందనీయమని దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభినందించారు. హైదరాబాదులో శనివారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆమెతోపాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కడియాల రమేష్‌బాబుని కలిశారు. మీరు ఎన్నికల్లో చేసిన కృషి ప్రశంసనీయమని చంద్రబాబు అభినందించారు. ప్రజల్లోకి వెళ్లి గెలుపు కోసం ఎన్నికల ప్రచార వ్యూహాలు, వైసిపి దౌర్జన్యాలు, దాడులను ఎదుర్కొని పోరాడి విజయం వైపు అడుగులు వేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన





ఎన్నికలలో అత్యధికంగా పోలింగ్ అయిన దర్శి నియోజకవర్గంలో ఓటర్ల చైతన్యం, యువత ఎక్కువగా పాల్గొనడం, మహిళలు ఎక్కువగా ఓట్లు వేయడం లక్ష్మిని విజయ వైపు నడిపించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీటు ప్రకటించినప్పటి నుండి లక్ష్మి ప్రజల్లోకి వెళ్లిన విధానం, కూటమి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం, ప్రజలతో కలిసిపోవడం, సమస్యలు గుర్తించడం ఇలా ఎన్నికల కాంపెయిన్ బాగా చేయగలిగారని, పోల్ మేనేజ్మెంట్ కూడా బాగా చేశారని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో నేతలు అందరిని కలుపుకొనిపోయి వైసిపి ఓటమి భయంతో పోలింగ్ చివరి సమయంలో దాడులు దిగిందని, రిగ్గింగ్ చేసేందుకు కూడా ప్రయత్నించారని వాటిని మీరు సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. ముఖ్యంగా బొట్లపాలెం గ్రామంలో వైసీపీ గుండాల దాడి విషయం తెలుసుకుని వెళ్లి ధైర్యంగా తిరిగి పోలింగ్ ప్రారంభించేందుకు లక్ష్మి చేసిన కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందని దర్శిలో కూడా మనం విజయం సాధిస్తున్నామని చంద్రబాబు వారికి భరోసానిచ్చారు. కౌంటింగ్‌లో కూడా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ లక్ష్మితో పాటు వెంట ఉండి నడిపించిన డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కడియాల రమేష్ కృషిని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మీరు సీటు ఇచ్చి దర్శికి పంపించారని మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో మిగతా 3లో



# 24 నుంచి ఇంటర్, పది సప్లిమెంటరీ పరీక్షలు

**జూన్ 1 నుంచి ఓపెన్ స్కూల్స్ ఇంటర్, పది పరీక్షలు**

**సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఈ నెల 24వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ 1వ తేదీ నుండి జరగనున్న ఎపి ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అధికారులతో సమావేశమై జిల్లాలో ఈ నెల 24వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్, 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై జూన్ 1వ తేదీ నుండి జరగనున్న ఎపి ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు మిగతా 3లో







# వైభవంగా వాసవి అమ్మ జయంత్యుత్సవాలు

**శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో శ్రీ హరిహరక్షేత్రంలో విశేషపూజలు**

**కలశాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించిన వాసవి మహిళలు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రాత:కాలంలో చీమకుర్తి నగరేశ్వర స్వామి ఆలయం నుండి 102 కలశాలతో ఆర్యవైశ్య మహిళలు ఊరేగింపుతో శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి అమ్మవారికి సామూహిక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు హరి



వెంకటకుమారాచార్యులు, సుబ్రమణ్యశర్మ, హరికృష్ణ శర్మ, కృష్ణశర్మ ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు. చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలతో సామూహిక శ్రీ లలితా సహస్ర నామ పారాయణం, శ్రీ హనుమాన్ చాలిశా, సంకీర్తన లు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా శిద్దా లక్ష్మి పద్మావతి వాసవి మహిళలతో కలసి క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. చీమకుర్తికి చెందిన ఆర్యవైశ్య మహిళల మిగతా 3లో

## తిరుపతి లో జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి: వేల్పూరి శ్రీనివాసరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అన్ని వర్గాలతో పాటు జర్నలిస్టులకు రక్షణ లేదని,జర్నలిస్టులను బెది రించిన తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణా కరరెడ్డిని తక్షణం అరెస్ట్ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా,డిజిపి హరీష్ కుమార్ గుప్తా కు సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి మహిళా విశ్వ విద్యాలయం లో విధి నిర్వహణ లో ఉన్న ఫోటో జర్నలిస్టు లు,మీడియా ప్రతినిధుల మీద విచక్షణా రహితంగా లాఠీ ఛార్జి చేసిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రం లో జర్నలిస్టు ల మీద అనేక తప్పుడు కేసులు నమోదు చేశారని శ్రీనివాస రావు పేర్కొ న్నారు. ఆత్మ గౌరవం కు నిలువెత్తు నిదర్శనం జర్నలి స్టులని,వారికి సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ సం పూర్ణ మద్దతు ఉంటుందని శ్రీనివాస రావు తెలిపారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు,అక్రెడిటేషన్ విషయాల్లో జగన్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## 29న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ జూన్ నెల 29వ తారీకున జరుగు సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవా అధికార సంస్థ తరపున న్యాయ వాదులకు, పోలీస్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, బి.యస్.ఎన్.ల్ అధికారులకు సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశంనకు ముఖ్య అధ్యక్షులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుతం జాతీయ లోక్ అదాలత్ మాత్రమే జరుగుతున్నాయని, అధికారులు అందరు ఎక్కువ కేసులు రాజీ చేయాలని, ప్రజలందరూ ఈ అవకాశమును సద్విని యోగం చేసుకోవాలని జడ్జి కోరారు. అలాగే అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడు తూ ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో, కుటుంబంలో శాంతి నెలకొంటుందని, పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలియ జేశారు. అన్ని రకాల సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమి నల్ కేసుల్లో కక్షిదారులు ముందుకు రావాలని జడ్జి కోరా రు.

## వైభవంగా సీతారామ కళ్యాణ మహొత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కె.అగ్రహారం పంచాయతీ రామాపురం గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం ఉత్సవాల సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహొత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో ప్రత్యేక అలంకరణ చేసిన కళ్యాణమండపం నందు పీఠంపై పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసిన శ్రీసీతారామలక్ష్మణ స్వామివార్లను ప్రతిష్ఠించి అనంతరం ఉభయదాతలచే మేళతాళాలు మంత్రోచ్ఛరణల మధ్య వేదపండితులు వైభవంగా సీతారాముల కళ్యాణం జరిపించారు. అనంతరం స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవస్థానం వారి అధ్వర్యంలో భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. సీతారామ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొన్నది.

# ఎమ్మెల్యే కోన రఘుపతి తెలియకుండా లీజుకి ఎలా ఇస్తారు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : పేరం గరుడాచలం నాయుడు భూములు అన్యాక్రాంతం కాకుండా న్యాయ పోరాటం చేస్తామని వైసిపి నాయకుడు ఇనగలూరి మాల్యాద్రి అన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని తూర్పు సత్రం భూమిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కు దారాదత్తం చేస్తున్నారని స్థానిక శాసనసభ్యుడికి ఏటువంటి సమాచారం ఇవ్వకుండా లీజు కు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తూర్పు సత్రం కమిటీ మెంబర్ ఇనుపగొళ్ళ రంగారావు మాట్లాడుతూ పేరం గరుడాచలం నాయుడు భూములను రాజకీయ నాయకులు అన్యక్రాంతం చేస్తున్నారని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కి అప్పజెప్పాలని చేస్తున్నారని కనీసం స్థానిక శాసనసభ్యుడికి ఎటువంటి సమాచారం ఇవ్వలేదని దాత ఇచ్చిన స్థలాన్ని కర్మకాండలకు, ఆటల శిక్షణ కార్యక్రమాలకి ఉపయోగించాలనేదే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఇనగలూరి మాల్యాద్రి, నర్రావుల వెంకట్రావు, తన్నీరు అంకమ్మరావు, పాలపర్తి గోపికృష్ణ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# అమ్మతో సంభాషణలు గ్రంధావిష్కరణ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో వేంచేసి యున్న జిల్లెల్లమూడి అమ్మ సన్నిధిలో జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాద్ హైకోర్టు జడ్జి కుటుంబ సమేతంగా అమ్మను దర్శించుకుని టీటీడీ కళ్యాణ మండపంలో శనివారం కృష్ణ యజుర్వేద నమకః ఘన పారాయణం 9 మంది ఘనపాటీలతో వేద పారాయణ కార్యక్రమము అతి వైభవంగా జరిగినది. అనంతరం జరిగిన సభలో న్యాయమూర్తి దంపతులను వేద పండితుల వేదసిర్వచనం తో ఆశీర్వదించారు. అమ్మతో సంభాషణలు గ్రంధాన్ని ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ జిల్లెలమూడి పుణ్య క్షేత్రానికి రావడం ఎంతో సుకృతంగా భావిస్తున్నట్లు తెలి పా రు. అమ్మ సిద్ధాంతాల గురించి, పదిమందికి అన్నం పెట్ట డమే నిజమైన సేవ అని అన్నారు. విశ్వజనని పరిషత్ ట్రస్ట్ వారు న్యాయమూర్తుల దంపతులను ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో వారణాసి ధర్మసూరి, బ్రహ్మాండం రవీంద్రరావు విశ్వజనని పరిషత్ సభ్యులు ,చక్క శ్రీమన్నారాయణ, పరిసర ప్రాంతాల నుండి అనేకమంది అమ్మ భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న సంతర్పణ నిర్వహించారు.

## అక్రమ మద్యం పట్టివేత, కేసు నమోదు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అక్రమంగా తెలంగాణ మద్యం బాటిళ్లు కలిగిఉన్న వ్యక్తిని అరెస్టుచేసి అక్రమమద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు యస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. వివరాలకు శుక్రవారం రాత్రి మండలకేంద్రమైన సిఎస్ పురం బస్టాం డు కూడలివద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనంలో తెలంగాణ రాష్ట్రా నికి సంబంధించిన 53 మద్యంబాటిళ్లు కలిగి ఉన్న వ్యక్తిని గుర్తించి కేసునమోదు చేసినట్లు యస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించిన డి ఆర్ ఓ



బాపట్ల మేజర్ న్యూస్ :ఈనెల 24 నుండి జరుగబోయే ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను ఎటువంటి లోపాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం డిఆర్ఓ చాంబర్లో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించారు.తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరావు మాట్లాడుతూ ఈనెల 24 నుండి జూన్ 3 వ తేదీ వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 11 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 7384 మంది విద్యార్థులు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు జరుగుతాయని, మొత్తం 9579 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి యర్రయ్య వివరించారు.డి ఆర్ ఓ సత్తిబాబు మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా అంతరాయం లేని నిరంతర విద్యుత్ ప్రసారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్ర వాతావరణం , మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజధాని లేని రాష్ట్రంగా పదేళ్ల పుణ్యకాలం ముగిసింది: కోట వెంకటేశ్వర రెడ్డి




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: దేశం మొత్తంలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు బాధాకరం అని ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఊరూరా జన విజ్ఞానం ఆధ్వర్యంలో వెదుళ్ళపల్లి చైతన్య భవన్ లో నెల నెలా విజ్ఞాన సమీక్ష సమావేశంలో భాగంగా రెండవ రోజు జరిగిన సమావేశానికి జన విజ్ఞాన సాంస్కృత విభాగం నాయకులు ఆసోది శంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర విభజన అనంతరం 10 ఏళ్లు పుణ్యకాలం పూర్తయిందన్నారు. రానున్న ప్రభుత్వానికి రాష్ట్ర పునర్నిర్మాణం సమగ్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యం కావాలని వెంకటేశ్వర రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని కాపాడుకోవడం అందరి కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర రాజధాని అభివృద్ధి జరగాలని యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనకు రానున్న ప్రభుత్వం కృషి చేయాలని వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ సమీక్ష సమావేశంలో కార్తీక్ ,సుభాని భాషా ,హమీద్, సమీర్ ,జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలుకు చేరిన ఇతర జిల్లాలో వేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని స్పందన హాలులో ఇతర జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగులు ఓట్లు వేసిన పోస్టల్ ఓట్లు శనివారం స్పందన హాలులో ఒంగోలు పార్ల మెంట్ స్పెషల్ ఆఫీసర్ కె. ఝన్సీ లక్ష్మి, జిల్లా పోస్టల్ ఎలక్షన్ ఆఫీసర్ యు విశ్వేశ్వరావు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో నిలబడిన ఇండిపెం డెంట్ అభ్యర్థుల సమక్షంలో వాటి సీళ్ళు ఓపెన్ చేసి జిల్లాలోని 8 నియోజకవర్గల వారిగా విభజన చేసి అసెంబ్లీలకు సంబందించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఆ నియోజకవర్గలకు సంబంది ంచిన స్ట్రాంగ్ రూములకు పంపించడం జరిగింది. అలానే ఒంగోలు పార్లమెంట్ సంబందించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లును కలెక్టరేట్ ఆఫీస్ నందు గల పార్లమెంట్ స్ట్రాంగ్ రూముకు పంపించడం జరిగింది. ఇతర జిల్లాల నుండి వచ్చిన పోస్టల్ ఓట్లును ఒంగోలులోని సబ్ ట్రేజరి కార్యాలయం నుండి పోస్టల్ ఓట్ల బాక్సలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలీస్ఎస్కార్ట్‌తో స్పందన హాలుకు తేవటం జరిగింది. ఇతర జిల్లాల నుండి జిల్లా వచ్చిన పోస్టల్ బ్యాలేట్ పార్లమెంట్ ఓట్లు 2330 ఓట్లు, అసెంబ్లీ ఓట్లు 2343, ఓట్లను బాక్సులలో పెట్టి సీలు వేసి పోలీస్ ఎస్కార్ట్‌తో స్ట్రాంగ్ రూములకు చేర్చటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో జీ.వి సుబ్బారెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎలక్షన్ రీప్రజెంటీటివ్, కాంగ్రెస్ రసూల్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, టీడీపీ స్వరూప్, అభ్యర్థులు రాయపాటి జగదీష్, కొండారెడ్డి, యోహాన్, కోటేశ్వరరావు, డి.బాలాంజనేయులు, టి.హరి ప్రసాద్, ఎస్.ఏడుకొండలు, ఎస్.శ్రీకాంత్, ఆమణి, ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# 24 నుంచి ఇంటర్, పది సప్లిమెంటరీ పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి** జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు, అలాగే మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ ఇంటర్మీడియట్ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 15,291 మంది హాజరు కానుండగా 7,075 మంది రెండవ సంవత్సర విద్యార్థులు హాజరు కానున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎంపిక చేసిన 43 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు సజావుగా ఎలాంటి నిర్వహించేలా కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేసి 08592 281275 టెలిఫోన్ నెంబర్‌ను కేటాయించినట్లు కలెక్టర్ వివరించారు. అలాగే ఈ నెల 24వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-45 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఎంపిక చేసిన 22 పరీక్షా కేంద్రాలలో 3,871 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎపి ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ గురించి కలెక్టర్ దినేష్ కుమార్ వివరిస్తూ, జూన్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఎపి ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 వరకు ఓపెన్ స్కూల్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను 10 పరీక్షా కేంద్రాల్లో 2,612 మంది హాజరు కానుండగా 10వ తరగతి పరీక్షలకు 6 పరీక్షా కేంద్రాల్లో 898 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇంటర్మీడియట్, 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఎపి ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సంబంధిత పరీక్షల ప్రశ్న పత్రాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడంతో పాటు బందోబస్తు కొరకు అవసరమైన పోలీసులను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లను మూత వేయించాలన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన మేర చీఫ్ సూపరింటెండెంట్స్, రూట్ ఆఫీసర్లను, ఇన్విజిలేటర్లను నియమించాలని ఆయన ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో పాటు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షలు జరుగు రోజున ఫ్లైయింగ్ స్క్వాడ్ చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశానికి అడిషనల్ ఎస్.పి శ్రీధర్‌రావు, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సురేష్ కుమార్, ఆర్.టి.సి, విద్యుత్, తపాలా, ఖజానా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవం

## దర్శనం కోసం ఆలయం భక్తులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలం లోని గనివానిపాడు, పెదారికట్ల మునగ పాడు గ్రామాలలో బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు శనివారం వైభవంగా నిర్వహిం చారు. ఉదయం నుంచి ఆలయ వద్ద స్వామి వారిని దర్శించుకు నేందుకు భక్తు లు బారులు తీరి నిల్చున్నారు. స్వామివారికి మొక్కులు తీర్చు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గనివానిపాడు బ్రహ్మంగారి ఆలయం వద్ద మధ్యాహ్నం ధాత పోకూరి రమణయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పొంగళ్ళు పెట్టుకుని మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచి లక్ష్మి వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. రాత్రి భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

బల్లికురవ మేజర్‌న్యూస్: దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ బైక్ అదుపుతప్పి కింద పడిన సంఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొనిదెన గ్రామానికి చెందిన తన్నీరు లక్ష్మయ్య (60) గురువారం వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం (వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనకు) వెళ్లి తిరిగి వస్తుండగా శనివారం ఉదయం వల్లాపల్లి ఎన్ఎస్పి కాలవద్దకు వచ్చేసరికి బైక్ అదుపుతప్పి కాలంలోకి దూసుకు వెళ్ళింది. దీంతో లక్ష్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న వాహనం చోదకులు ప్రమాదాన్ని గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బంధువులు ఘటన స్థలానికి చేరుకొని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా డాక్టర్ల పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. లక్ష్మయ్య మృతితో కొనిదన గ్రామంలో విషాదఛాయ లోనుకున్నాయి. వల్లపల్లి ఎన్ఎస్పీ కాలవద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. అనేకమంది వాహన చోదకులు ప్రమాదాల బారిన పడ్డప్పటికీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

# దర్శిలో 'డాక్టర్ గొట్టిపాటి'దే గెలుపు

**మొదటి పేజీ తరువాయి** ఎదురొడ్డి పోరాడానని ఇందుకు తెలుగుదేశం - జనసేన - బిజెపి నాయకులు నాకు ఎంతగానో సహకరించారని, కార్యకర్తలు అండగా ఉన్నా రని, మహిళలు భరోసాగా నిలిచారని వివరించారు. పార్టీ పెద్దలు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, చైర్మన్ పిచ్చయ్య, జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, నాయకులు పమిడి రమేష్, గోరంట్ల రవికుమార్, మా బాబాయ్ గొట్టిపాటి రవికుమార్, జనసేన నేతలు, బిజెపి నాయకులు అన్ని వర్గాల ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించి అభిమానించి నా గెలుపుకు కృషి చేశారని ఆమె వివరించారు.

# వైభవంగా వాసవి అమ్మ జయంత్యుత్సవాలు





**మొదటి పేజీ తరువాయి** ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వాసవి మహిళా భక్తులు, చీమకుర్తి ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నగరోత్సవం కనులపండువగా సాగింది శ్రీ హరిహార క్షేత్రం నుంచి సాగిన అమ్మవారి నగరోత్సవం చీమకుర్తి పురవీధుల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పాండురంగారావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు, శిద్దా పెద్దబాబు దంపతులు, శిద్దా సాయి బాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా బాల్లాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు శిద్దా వారి కుటుంబ సభ్యులు శిద్దా జయశ్రీ, శిద్దా పుష్ప లత, శిద్దా జయ భారతి, పల్లపోతు పద్మ, ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు సువర్ణ, ఏ.అరుణ, వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు భక్తులకు అల్పాహారం అందచేశారు.


PUBLIC NOTICE

THIS IS TO INFORM THAT BHARAT PETROLEUM CORPORATION LTD (BPCL) IS PROPOSING TO ESTABLISH A RETAIL OUTLET AT S.Y.NO 265, 266/1D, 266/2D, ONGOLE TOWN. PRAKASAM DIST. ON YERRA HARI KRISHNA S/O ANJANEYULU, RESIDENT OF ULICHI VILLAGE, ONGOLE MANDAL, PRAKASAM DISTRICT ON SITE ADMEASURING 550.40 SQUARE METRES BOUNDED ON **EAST** BY 20 FEETS ROAD, THIS SIDE 85 FEETS, **SOUTH** BY MANGAMURU DONKA, THIS SIDE 65 FEETS, **WEST** BY PLOT NO.17, GORREPATI SUDHAKAR, THIS SIDE 89.3 FEETS, **NORTH** BY PLOT NO.24, GOVAKA NARAYANA RAO, THIS SIDE 65 FEETS.

IF ANY PERSONOR ENTITY (ORGANIZED OR UNORGANIZED) IS HAVING ANY RIGHT OR CLAIMIN ANY MANNER OVER THE SAID PROPERTY. THE SAME MAY BE INTIMATED TO THE UNDERSIGNED AT THE BELOW MENTIONED ADDRESS ALONG WITH RELEVENT ABD NECESSARY TITLE DOCUMENTS TO SUPPORT THEIR CLAIM WITH IN 10 DAYS FROM TODAY

FORCONTACT:

**TERRITORY MANAGER (RETAIL) VIJAYAWADA**
**BHARAT PETROLEUM CORPORATION LIMITED**
KONDAPALLI DEPOT (TOP)
PINAPAKA VILLAGE AND POST
VIJAYAWADA 521228. ANDHRAPRADESH
9440284138

# గెలుపు టిడిపిదే

## - ఉగ్ర నరసింహారెడ్డిని కలిసిన దాదిరెడ్డిపల్లి టిడిపి నేతలు

పామూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఖచ్చితంగా టిడిపి నే గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే కనిగిరి టిడిపి కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని



దాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేతలు శనివారం కనిగిరి టిడిపి కార్యాలయంలో ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మే 13న జరిగిన ఎన్నికలలో పంచాయతీలో టిడిపి బూతు స్థాయిలో జరిగిన ఎన్నికల ఫలితాలపై వివరించారు. పంచాయతీ నుంచి టిడిపి అఖండ మెజారిటీ సాధించడం ఖాయమని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ జూన్ 4న విడుదలయ్యే ఎన్నికల ఫలితాలలో కచ్చితంగా తాము గెలవబోతున్నామని ప్రభుత్వం రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లూరి తిరుపతయ్య, టిడిపి సీనియర్ నాయకులు వింజం కొండయ్య (ఎమ్మెల్యే), కల్లూరి వెంకటేశ్వర్లు, అబ్బూరి శేషయ్య గుర్రం నాగేశ్వరరావు, గుర్రం సుబ్బారావు, చీమలదిన్నె నాగేశ్వరరావు, మన్నం రమణయ్య, చావా హరి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన వర్గీయులు

కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, నారాయణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ పి.నారాయణ ను



శనివారం జనసేన నాయకులు, వర్గీయులు కాపు సంఘం బాధ్యులు దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాపుల యొక్క సంక్షేమంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాకారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ గేట్ నారాయణరావు, పసుపులేటి రామకృష్ణ, కృష్ణం నాయుడు, శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి కొండపై పసుపు జెండా ఎగురవేయడం ఖాయం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: 2024 ఎన్నికల్లో కనిగిరి కొండపై పసుపు జెండా ఎగరవేయడ ఖాయమని హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. హనుమంతునిపాడు మండలంలో 2014 ఎన్నికల్లో 6500పై చిలుకు మెజార్టీతో వైసిపి పార్టీ గెలవడం జరిగిందని మండల బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుట కొరకు నా వంతు మొక్కవోని కృషితో పనిచేయడం జరిగిందని హనుమంతునిపాడు మండలం గతంలో



కంభం నియోజకవర్గంలో ఉన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా హనుమంతునిపాడు ఉండేదని ప్రతిసారి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తూ వచ్చేది అన్నారు. ఈ ఎన్నికల్లో నా వంతు కృషి చేసి తెలుగుదేశం పార్టీకి మెజార్టీ ఓట్లు వచ్చే విధంగా కృషి చేశానని అన్నారు.

# కనిగిరిలో వైఎస్ఆర్‌సిపిదే విజయం

## - దద్దాల్ నారాయణ యాదవ్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో మంచి మెజార్టీతో వైఎస్ఆర్సిపి విజయం సాధిస్తుందని వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి దద్దాల నారాయణ అన్నారు. శనివారం నాడు వెలిగండ్ల మండలంలోని పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన న్యాయం చేస్తామని గుర్తింపు ఇస్తానని ఆయన తెలిపారు. సారెత్విక ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోని బూతుల్లో పార్టీ కోసం శ్రమించి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు జూన్ 4వ తేదీ ప్రభంజనం సృష్టిస్తున్నట్లు తెలిపారు ఎన్నికల ఫలితాలతో వైఎస్ఆర్సిపి రాష్ట్రంలో మళ్లీ చరిత్ర సృష్టించనున్నట్లు వెల్లడించారు కనిగిరిలో తాను అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తానని తెలిపారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీటీసీ సంఘ అధ్యక్షులు



వెలిగండ్ల మండల జడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నాగూర్ యాదవ్, వెలిగండ్ల సర్పంచ్ సురేష్ బాబు, నాని, గంజి రవీంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, మండలంలోని 21 పంచాయతీ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల గ్రామస్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ల ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో వాసవి గ్రంథాలయము నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు ప్రసాద వినియోగం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్



చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి సందర్భంగా కందుకూరు శ్రీ వాసవి గ్రంథాలయంలో జరుపడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మన వాసవి గ్రంథాలయంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎప్పుడూ కొనసాగుతూనే ఉండాలని అన్నారు. ఆర్యవైశ్యులు అంటే సేవకు,త్యాగానికి, శౌర్యానికి, దానగుణానికి ప్రతిరూపాలని, అమ్మవారు చూపించిన పై మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. శ్రీ వాసవి మాత అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కేశవరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీదెళ్ళ కృష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరర్ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, చక్కా వెంకట సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి జింక మృతి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామంలోకి ప్రవేశించిన జింక బావిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఫారెస్ట్ అధికారుల సమాచారం మేరకు ఎక్కడ నుంచి వచ్చిందో తెలియదు కానీ కుక్కలు తరుముకుంటూ రావడంతో గ్రామంలోని వడ్డీపాలెంలో ఉన్న బావిలో పడిపోవడంతో గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలపటంతో ఫారెస్ట్ అధికారులు గాయపడిన జింకను బయటికి తీసి పశు వైద్యశాలలో చికిత్స అనంతరం మృతి చెందినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నరసయ్య, బీట్ ఆఫీసర్ సుభాని తెలిపారు.



# నేడు నీలకంఠేశ్వర స్వామి వార్షికోత్సవం

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చట్టుమడుగు, దాదిరెడ్డిపల్లి గ్రామాల సమీపంలో వెలిసి ఉన్న శ్రీ పార్వతీ సమేత నేలకంఠేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవం నేడు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు ఆకుమళ్ళ సుధాకర్ తెలిపారు. శ్రీ పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి



వార్షికోత్సవం సందర్భంగా నేడు దేవస్థానంలో ఉదయం గణపతి పూజ, అభిషేకాలు, మధ్యాహ్నం అన్నదానం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

# తెలంగాణ ఎంసెట్‌లో బిఆర్‌ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల విద్యార్థులు తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యా సంస్థలకు చెందిన శ్యామ్ సిద్విలాస్





(1460), అఖిలేష్ (2651),ఏంజిలీనా చార్లెస్ (5272),రామ్ చౌదరి (5382),నేష్య శ్రీ (5593),యశస్వి (7031) కౌశిక్ (10707),మోహన కృష్ణ (10966) ర్యాంకులు సాధించారు. ఇలాంటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను,కృషి చేసిన అధ్యాపకులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు, ప్రిన్సిపాల్స్ షావుల్ హమీద్,ఇర్ఫాన్ అభినందించారు.

# సెయింట్ ఆన్స్‌లో ముగిసిన కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్

వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ నందు శనివారం కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్



విజయవంతంగా నిర్వహించడం జరిగినట్లు ఆ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఎమర్జెన్సీ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో యూనివర్సిటీలలోని వివిధ కోర్సులలో ప్రవేశాల కొరకు ఈ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 15 నుండి 18వ తేదీ వరకు నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు పరీక్షలు ముగిసిన సందర్భంగా తెలిపారు.

# పెండ్లికుమార్తెను ఆశీర్వదించిన కదిరి పార్ధసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలంలోని నల్లమడుగుల గ్రామంలో గ్రామసర్పంచ్ సూరిపోగు ఆర్.ఆంథోని కుటుంబ సభ్యులు పిడతల వెంకటయ్య ఆంథోనమ్మ కుమార్తె మెర్రిషెల్లా వివాహం



సందర్భంగా కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి పలువురు పాల్గొని పెండ్లికుమార్తె మెర్రీ షెల్లాను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్ధసారధి వెంట సర్పంచ్ యస్.ఆర్.ఆంథోని దంపతులు, పి.వెంకటయ్య, ఆంథోనమ్మ దంపతులు, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, నున్నా నారాయణ, పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఉపేక్షించం

పొదిలి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఉపేక్షించేది లేదని సీఐ మల్లికార్జున రావు ,ఎస్సై జి కోటయ్యలు హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో జనరల్ ఎలక్షన్స్ కౌంటింగ్ పై ఇరు పార్టీల నాయకులతో వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సంఘటనలు జరిగే అవకాశం ఉంటే ముందుగా పోలీస్ శాఖకు






తెలియజేయాలని కోరారు.కార్యక్రమంలో మండల ,పట్టణ వైసీపీ ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరివారిపాలెంలో వైభవంగా 'బ్రహ్మంగారి గుడి' ప్రతిష్ట మహోత్సవం



చీమకుర్తి, మేజర్న్యూస్ః చీమకుర్తి మండలంలోని ఏలూరివారిపాలెం గ్రామంలో బ్రహ్మంగారి గుడి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని వేద మంత్రాలతో పతకమూరి మల్లిఖార్జునరావు, కొండేపి సుబ్బారావు, గోనుగుంట విజయ భాస్కర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు మండలంలోని నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటేశ్వర్లు, కంకణంపాటి కోటేశ్వరరావు, మర్రిపూడి వెంకటేశ్వర్లు మరియు గ్రామ ప్రజల సహకారంతో ప్రతిష్టా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



## దైవదర్శనానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి, మరో ముగ్గురు తీవ్ర గాయాలు**



పొదిలి ,మేజర్ న్యూస్ : విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం వెళ్లి దర్శనం చేసుకుని ఆటోలో వస్తు రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు ఆయన సంఘటన శనివారం మండలంలోని కంబాలపాడు సమీపంలో చోటుచేసుకుంది. అమ్మవారి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో కంబాల పాడు దగ్గర ఆటోను టిప్పర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసు కుంది. ఈ ప్రమా దంలో మధు రోహిత్ 21 అక్కడిక క్కడే మృతిచెందగా మరో ముగ్గురి కి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన క్షతగాత్రులను హుటా హుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై ఎస్సై జి కోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో నగర పంచాయతీ కార్మికుడికి గాయాలు

పొదిలి, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో నగర పంచాయతీ కార్మికులకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం స్థానిక మార్కాపురం ఆటో రోడ్డు సమీపంలో చోటు చేసుకుంది. మండలంలోని ఓబులక్కపల్లి గ్రామం నుండి పనులు నిమిత్తం మోటార్ సైకిల్ పై కోనంకి రమణయ్య పొదిలి



నగర పంచాయతీ వస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో కోనంకి రామయ్యకు గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని హుటాహుటిన చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు ఆసుపత్రి తరలించారు. సమాచారం తీసుకున్న నగర పంచాయతీ కమిషనర్ కే చంద్రశేఖర రెడ్డి పంచాయతీ కార్మికుడు కోనంకి రామయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వంట మేస్త్రి కళ్యాణ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పద్మ భాస్కర్ పౌండేషన్ చేయూత ఆదర్శనీయం

చీరాల, మేజర్ న్యూస్: పేద విద్యార్థినీకి పద్మ భాస్కర్ పౌండేషన్ ద్వారా ఘంటా అనిల్ కుమార్ అందిస్తున్న చేయూత ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. పద్మ భాస్కర్ పౌండేషన్ సేవా కార్యక్రమాల లో భాగంగా శనివారం స్థానిక పేరాలకు చెందిన లియోర అనే పేద విద్యార్థినీకి సైకిల్ బహుకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌండేషన్ అధినేత ఘంటా అనిల్కుమార్ మాట్లాడుతూ లియోర అనే పేద విద్యార్థిని తండ్రి ఇటీవల మరణించడంతో తల్లి



కూలీ పని చేస్తూ లియోరను చదివిస్తుంది. ఆర్థికంగా వెనుబడినప్పటికీ లియోర చదువులో రాణిస్తూ 7వ తరగతి చదువుతుందని, ఆమెను ప్రోత్సహించేందుకు పౌండేషన్ తన వంతు సాయంగా సైకిల్ బహుకరించిందని అన్నారు. పేద ప్రజలకు సాయం చేసేందుకు పద్మ భాస్కర్ పౌండేషన్ ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వాసుబాబు, వనమా జయకుమార్, ఎడ్ల ప్రసాద్ తదితరులున్నారు.

## వైభవంగా వాసవీమాత జయంతి వేడుక

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుక ను ఆలయ కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక సంత బజారు లో వేంచేసి ఉన్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి



దేవస్థానంలో శనివారం అమ్మవారి జయంతి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేకువ జామునుంచి అభిషేకాలు, అర్చనలు, పట్టు వస్త్రధారణ పలు రకాల పూలతో విశిష అలంకరణ గావించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం 102 మంది మహిళా భక్తుల చేత కుంకుమ పూజలు, వేద పండితులతో హోమ పూజాలు చేయించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించగా వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాధాన్ని స్వీకరించారు. జయంతి వేడుకకు ప్రత్యేక ఆహ్వానితులు గా అచ్యుత శ్రీనివాసరావు, సాయిలక్ష్మీకుమారి, శాంతి, రాజేశ్వరి, చెంచమమ, రాజమణి, రమాదేవి, శివరంజని, దీనదయాల్, ప్రమీల, నాగవల్లి, శ్రీరాం, సురేష్, దేవిక, అభినయ్, దేవేంద్రనాథ్, బాలాజి, పట్టాభిరాములు, లలిత తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుంటూరు మాధవ రావు, కార్యదర్శి వలివేటి వరదరాజులు, కోశాధికారి గుగ్గిలం విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు బెల్లంకొండ శేషారత్నం, పార్ధసారధి, గుంటూరు లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు తమ్మన పవన్కుమార్, రాయవరపు రమేష్బాబు, విజయదుర్గా, నాగలక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, సూర్యకుమారి, రాజ్యలక్ష్మి, విజయ, పద్మ, ఊటుకూరి రమేష్, ధనలక్ష్మి, ప్రభాకర్, విజయలక్ష్మి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విజయవంతంగా వేసవి శిక్షణ

చీరాల, మేజర్న్యూస్: వేసవి శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకురాలు డి ధనమ్మ తెలిపారు. స్థానిక గ్రంధాలయంలో శనివారం కూడా వేసవి శిక్షణా కార్యక్రమాలు కొనసాగాయి.



ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంథ పాలకురాలు డి ధనమ్మ కె మోహన్ ఫాకల్టీతో ఇంగ్లీషు గ్రామర్ క్లాసులు ఏర్పాటు చేయించారు. అనంతరం లఫ్ట్ అవుట్, రైజర్ అవుట్, అవుట్, నాట్ అవుట్ ఆటలను ఆడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీలు

ఉలవపాడు, మేజర్న్యూస్: వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా శాఖ గ్రంథాలయంలో విద్యార్థులతో నీతి కథలు వివిధ రకాల విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించిన అనంతరం పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వేలికి తీసే ప్రక్రియలో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారానికి ఒకసారి దాతల సహకారంతో బహుమతులు అందజేస్తారని గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు శనివారం తెలిపారు.



## నేలకొరిగిన వెలుగొండ స్వామి ధ్వజస్తంభం

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గార్లదిన్నె గ్రామం లో శుక్రవారం ఉదయం ఏర్పడిన గాలి వానకి ఎంతో పవిత్ర ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 16 సంవత్సరాలుగా ఉన్న ధ్వజస్తంభం నేలకొరిగింది. వెలుగొండ దేవస్థానం ఈవో ఈదర చంద్రశేకరరెడ్డి పరిశీలించారు ఆయన మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి తరువాత రెండో వెంకటేశ్వర స్వామి క్షేత్రంగా భక్తులు వెలుగొండను పూజిస్తారని అన్నారు.



## విద్యుదాఘాతానికి యువకుడు మృతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామం క్రిస్టియన్ పాలెంలోని మాచర్ల సుందరయ్య కుమా రుడు కొండలు(35) విద్యుత్ ఘాతానికి ఘాతానికి ఘాతానికి గురై ఒక యువకుడు మృతి చెందిన సంఘటన జరిగింది. మాచర్ల కొండలు నిత్యం కూలి పనిచేసి కుటుంబాన్ని పోషించుకునేవాడు. ప్రతిరోజు ఏదో పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే వాడు కొండలు. ప్రమాదవశాత్తు విద్యుత్తు ఘాతానికి గురై కొండలు మృతి చెందాడు కొండలకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు కొండలు మృతితో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు భార్య పిల్లలు విలపించడం చూసి ఇరుగుపొరుగువారు కూడా రోదించారు గణపవరం గ్రామంలో అందరితో మంచి సత్సంబంధాలు కలిగి మంచి పేరున్న వ్యక్తిగా ప్రతి ఒక్కరు కొండలు మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులందరినీ గ్రామస్తులు పలకరించి సానుభూతిని వ్యక్తం చేసి కొండలకు సంతాపం వ్యక్తం చేశారు. కొండలు లాంటి పేదవారికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



## జూన్ 4న వైసీపీకి షాక్ తగలటం ఖాయం

### - టిడిపి కూటమిదే విజయం

### - టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు

పామూరు, మేజర్‌న్యూస్: వచ్చేనెల 4న రాష్ట్రంలో వైసీపీకి ప్రజలు షాక్ ఇవ్వటం ఖాయమని ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి మండల యువ నాయకులు యారవ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల నాడిని తెలుసుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి నుంచి నాయకుల వరకు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. అసమర్ధ అవినీతి వైసీపీకి ప్రజలు ఎన్నికల్లో షాక్ ఇచ్చారని ఎక్కడ చూసినా కూటమి ప్రభావం కనిపించిందన్నారు. జూన్ 4న విడుదలయ్యే ఎన్నికల ఫలితాలలో కనిగిరి టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అఖండ విజయం సాధించడం ఖాయం అన్నారు. అసమర్ధ వైసీపీని ఎన్నికల్లో ఇంటికి తరిమికొట్టేందుకు దేశ విదేశాలలో ఉన్న ఓటర్లు ఎప్పుడు లేని విధంగా భారీగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.



## సామూహిక అత్యాచార బాలికకు న్యాయం జరగాలి

### - ఆప్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని చిన్న దోర్నాల గ్రామానికి చెందిన బాలిక శుక్రవారం సామూహిక అత్యాచారానికి గురై చికిత్స పొందుతున్న బాలికకు న్యాయం జరగాలని, బాధిత నిందితులను కఠినంగా శిక్షించటం ద్వారా ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ అన్నారు. శుక్రవారం రాత్రి చిన్నదోర్నాల గ్రామంలో బహిర్భూమికి వెళ్లిన ఒంటరి బాలిక అత్యాచార యత్నానికి గురై మార్కాపురంలోని సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలికను ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ ఆ పార్టీ నాయకులను శనివారం పరామర్శించారు. సామూహిక అత్యాచారయత్నానికి పాల్పడి బాలిక అనారోగ్య కారణానికి కారణమైన మానవ మృగాలను కఠినంగా శిక్షించడం ద్వారా ఇలాంటి ఘటనలు జరగకుండా చూడవచ్చని ఆయన తెలిపారు. బాధిత బాలికను పరామర్శించి తల్లిదండ్రులను ఓదార్చి నిందితులకు కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బాధిత బాలికకు న్యాయం జరిగేలా చూడాలని సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు.







## ఘనంగా జయంత్ బాబు జన్మదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ సర్పంచ్, నవతరం యువ నాయకుడు బెల్లం జయంత్ బాబు జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం ఘనంగా జరిగినవి. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో జయంత్ బాబు కంపెనీ వద్దకు చేరుకొని జయంత్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు జయంత్ బాబుకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జయంత్ బాబు బర్తడే కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. అదే అభిమానంతో జయంత్ బాబు కార్యకర్తలకు కేకు తినిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టంగుటూరు టైగర్ బెల్లం జయంత్ బాబు ప్రజల మనిషిగా, అందరివాడిగా, ప్రజల హృదయాలలో నిలిచిపోయారని కొనియాడారు. భవిష్యత్తులో జయంత్ బాబు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజా సేవకుడిగా మండల ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. అనంతరం జయంత్ బాబు మాట్లాడుతూ మండలంలోని అన్ని తరగతుల ప్రజలు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జీవితంలో మర్చిపోలేనని తెలిపారు. ఎంత సంపాదించాం అనేది ముఖ్యం కాదు కానీ, ఎంతమంది ప్రజల మనసులను సంపాదించుకున్నాము అనేదే చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. అదే తన ఆశ, ఆకాంక్ష, ఆశయమని తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా జయంతి బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, అబ్బూరి అభిషేక్, యజమాని, మొలకలపల్లి శ్రీనివాసరావు, ఉన్నం వెంకటేశ్వర్లు, కె.భానుచందర్, దాసరి సుబ్బారావు, కారుమంచి అనిల్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ సామాజిక వర్గాన్ని ఏ పార్టీ ఆకర్షించాయి

### – గెలుపు ఓటములను నిర్ధేశించేది ఎవరు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు వివిధ సామాజిక వర్గాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఉంటారు. ప్రధానమైన పార్టీలను సొంతం చేసుకొని ముందుకు నడిపించే సామాజిక వర్గాలు, ఇతర సామాజిక వర్గాలను ప్రభావితం చేస్తూ ఆయా పార్టీల గెలుపు కోసం కృషిచేస్తారు. ప్రధానంగా సంతనూతలపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీని రెడ్డి సామాజిక వర్గం తనదైన శైలిలో సొంతం చేసుకొని ఇతర సామాజిక వర్గ ఓట్లను ఆకర్షించటంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ముందుకు నడిపించాయి. ప్రధాన ప్రతిపక్షం టిడిపి పార్టీని కమ్మ సామాజిక వర్గంవారు ఇతర సామాజిక వర్గాలను కలుపుకుంటూ ప్రభుత్వ వ్యతిరేకతకు టిడిపి సూపర్ 6 పథకాలను వివరిస్తూ ఇతర సామాజిక వర్గాల వారి అత్యధిక ఓట్లను రాబట్టేలా పనిచేశారు. వీళ్లలో ప్రధానంగా నియోజకవర్గంలోని వివిధ సామాజిక వర్గాల ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి.......

– 1. కమ్మసామాజిక వర్గం (ఓ.సి.) చీమకుర్తి మండలంలో 4668, నాగులుప్పలపాడు మండలంలో 15000, మద్దిపాడు మండలంలో 8468, సంతనూతలపాడు మండలంలో 7126, చీమకుర్తి నగర పంచాయతీలో 3844 మొత్తం 39,106......

– 2. మాల సామాజిక వర్గం (ఎస్సీ) చీమకుర్తి మండలంలో 6694, నాగులుప్పలపాడు మండలంలో 12601, మద్దిపాడు మండలంలో 9759, సంతనూతలపాడు మండలంలో 6034, చీమకుర్తి నగర పంచాయతీలో 1260 మొత్తం 36,348.....

– 3. మాదిగ సామాజిక వ ర్గం (ఎస్సీ) చీమకుర్తి మండలంలో 6855, నాగులుప్పలపాడు మండలంలో 9391, మద్దిపాడు మండలంలో 5420, సంతనూతలపాడు మండలంలో 4226, చీమకుర్తి నగర పంచాయతీలో 1387 మొత్తం 27,279......

– 4. రెడ్డి సామాజిక వ ర్గం (ఓ.సి.) చీమకుర్తి మండలంలో 2230, నాగులుప్పలపాడు మండలంలో 4591, మద్దిపాడు మండలంలో 2239, సంతనూతలపాడు మండలంలో 3145, చీమకుర్తి నగర పంచాయతీలో 3522, మొత్తం 15,727.......

– 5. యాదవ సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 3704, నాగులుప్పలపాడు మండలంలో 2554, మద్దిపాడు మండలంలో 2288, సంతనూతలపాడు మండలంలో 2597, చీమకుర్తి నగర పంచాయతీలో 1405, మొత్తం 12,548....

– 6. బలిజ సామాజిక వర్గం (ఓ.సి.) చీమకుర్తి మండలంలో 1230, నాగులుప్పలపాడు మండలంలో 2066, మద్దిపాడు మండలంలో 1979, సంతనూతలపాడు మండలంలో 3123, చీమకుర్తి నగర పంచాయతీలో 1638, మొత్తం 10,036.....

– 7. వడ్డెర సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 2591, నాగులుప్పలపాడు మండలంలో 821, మద్దిపాడు మండలంలో 1960, సంతనూతలపాడు మండలంలో 2308, చీమకుర్తి నగర పంచాయతీలో 1385, మొత్తం 9,065....

8. ముస్లిం సామాజిక వర్గం (ఓ.సి.) చీమకుర్తి మండలంలో 2601, నాగులుప్పలపాడు మండలంలో 2784, మద్దిపాడు మండలంలో 1989, సంతనూతలపాడు మండలంలో 2491, చీమకుర్తి నగర పంచాయతీలో 218, మొత్తం 10,083...

9. రజక సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 1581, నాగులుప్పలపాడు మండలంలో 2184, మద్దిపాడు మండలంలో 1827, సంతనూతలపాడు మండలంలో 2080, చీమకుర్తి నగర పంచాయతీలో 740, మొత్తం 8,412....

11. వైశ్య సామాజిక వర్గం (ఓ.సి.) చీమకుర్తి మండలంలో 771, నాగులుప్పలపాడు మండలంలో 1833, మద్దిపాడు మండలంలో 702, సంతనూతలపాడు మండలంలో 1255, చీమకుర్తి నగర పంచాయతీలో 1188, మొత్తం 5,749....

12. యానాది సామాజిక వర్గం (ఎస్టీ) చీమకుర్తి మండలంలో 432, నాగులుప్పలపాడు మండలంలో 1090, మద్దిపాడు మండలంలో 1084, సంతనూతలపాడు మండలంలో 900, చీమకుర్తి నగర పంచాయతీలో 558, మొత్తం 4,064....

13. కుమ్మరి సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 154, నాగులుప్పలపాడు మండలంలో 42, మద్దిపాడు మండలంలో 1197, సంతనూతలపాడు మండలంలో 909, చీమకుర్తి నగర పంచాయతీలో 565, మొత్తం 2,867....

14. పద్మశాలీ సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 50, నాగులుప్పలపాడు మండలంలో 70, మద్దిపాడు మండలంలో 50, సంతనూతలపాడు మండలంలో 70, చీమకుర్తి నగర పంచాయతీలో 3080, మొత్తం 3,320....

15. ముతరాశీ సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 1625, నాగులుప్పలపాడు మండలంలో 73, మద్దిపాడు మండలంలో 337, సంతనూతలపాడు మండలంలో 456, చీమకుర్తి నగర పంచాయతీలో 10, మొత్తం 2,501.....

16. ఎరుకుల సామాజిక వర్గం (ఎస్టీ) చీమకుర్తి మండలంలో 336, నాగులుప్పలపాడు మండలంలో 1066, మద్దిపాడు మండలంలో 390,, సంతనూతలపాడు మండలంలో 284, చీమకుర్తి నగర పంచాయతీలో 711, మొత్తం 2,787......

17. బ్రాహ్మణ సామాజిక వర్గం (ఓ.సి.) చీమకుర్తి మండలంలో 165, నాగులుప్పలపాడు మండలంలో 533, మద్దిపాడు మండలంలో 301, సంతనూతలపాడు మండలంలో 522, చీమకుర్తి నగర పంచాయతీలో 195, మొత్తం 1,716.....

18. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 525, నాగులుప్పలపాడు మండలంలో 349, మద్దిపాడు మండలంలో 205, సంతనూతలపాడు మండలంలో 520, చీమకుర్తి నగర పంచాయతీలో 105, మొత్తం 1,704.....

19. దూదేకుల సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 10, నాగులుప్పలపాడు మండలంలో 362, మద్దిపాడు మండలంలో 425, సంతనూతలపాడు మండలంలో 509, చీమకుర్తి నగర పంచాయతీలో 365, మొత్తం 1,671....

20. కంసాలి సామాజిక వర్గం (బి.సి.) చీమకుర్తి మండలంలో 145, నాగులుప్పలపాడు మండలంలో 714, మద్దిపాడు మండలంలో 285, సంతనూతలపాడు మండలంలో 205, చీమకుర్తి నగర పంచాయతీలో 10, మొత్తం 1,359.....

21. మగాలి సామాజిక వ ర్గం (బి.సి) చీమకుర్తి మండలంలో 236, నాగులుప్పలపాడు మండలంలో 200, మద్దిపాడు మండలంలో 461, సంతనూతలపాడు మండలంలో 682, చీమకుర్తి నగర పంచాయతీలో 182, మొత్తం 1,761....

మెజారిటీ ఉన్న వివిధ సామాజిక వర్గాలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతాయో, దానిని బట్టి ఫలితాలు తేలనున్నాయి..

## పాస్టర్ శ్యామ్ మృతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరుకు చెందిన దైవజనులు పాస్టర్ శ్యాంసుందరరావు(62) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారు లు ఉన్నారు.పాస్టర్ శ్యాంసుందరరావు గత 35 సంవత్సరాలుగా వేమూరు పరిసర ప్రాంతాల్లో క్రైస్తవ సేవ చేస్తూ బేతేలు ప్రార్థన మందిరం ఏర్పాటుచేసి దైవ సేవను అందిస్తున్నారు.వేమూరు పరిసర ప్రాంతాల్లో గొప్ప ఉజ్జీవ ప్రసంగీకులుగా పేరు ప్రఖ్యాతలు కలిగిన పాస్టర్ శ్యాంసుందరరావు శుక్రవారం ప్రత్యేక ప్రార్థన సమావేశాల్లో పాల్గొని ప్రసంగిస్తూ అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. అక్కడి నుంచి వైద్యశాలకు తరలించే సమయంలో మార్గం మధ్యలో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.అయితే ఆయనకు గతంలో రెండు పర్యాయాలు బైపాస్ సర్జరీ కూడా జరిగినట్లు సన్నిహితులు తెలియజేస్తున్నారు. పాస్టర్ శ్యామ్ మృతి పట్ల వేమూరు మండలం పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు చేగుడీ సుధాకర్,పాస్టర్ యేసు రాజు,పాస్టర్ నల్లమోతు ప్రభుదాస్,పాస్టర్ దాసరి ఏసు పాదం,పాస్టర్ యేనోస్,పాస్టర్ జే హనాక్ తదితరులు ఉన్నారు. అదేవిధంగావివిధ ప్రాంతాల నుంచి అనేకమంది పాస్టర్లు వచ్చి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## కౌంటింగ్ సమయంలో ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించం

- అర్బన్ సీఐ సోమయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో, మండలంలోని గ్రామాలలో పార్టీల తరపున కౌంటింగ్ సమయంలో ఘర్షణలు చేస్తే ఉపేక్షించమని గిద్దలూరు సీఐ సోమయ్య అన్నారు. ప్రతిఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సంఘటన జరిగే అవకాశం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## శీ వాసవి మాత జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం వాసవి మాత జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సందర్భంగా ఆలయ అర్చకులు బి.రామ కృష్ణ శర్మ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్ధంగా అమ్మవారికి 108 కరిశాలతో మహాభిషేకం, కుంకుమార్చన మహా మంగళ హారతి నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలా టాలు భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా అమ్మవారిని గ్రామస్తులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్.సత్య నారాయణ, పరుచూరి సీతారామయ్య, హరి గోపాల్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



పామూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు నేడు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏఈ జిలాని తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి దివ్య రథోత్సవం







భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలలో భాగంగా శనివారం అమ్మవారి 9వ దివ్యరథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం అమ్మవారి దివ్యరథ నిర్మాణ దాతల గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పుష్పయాగం,విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచన, అనంతరం వాసవి మాతకు పుష్పయాగ మహోత్సవం నిర్వహించారు.మధ్యాహ్నం మహిళ చే అమ్మవారికి సామూహిక కుంకుమ పూజ జరిగింది.పూజా సామాగ్రిని ఆత్మూరు సతీష్ కుమార్-విజయలక్ష్మి దంపతులు సమకూర్చారు.సాయంత్రం గం 5 లకు వాస్తుహోమం, బలిహరణ, కూ ష్మాండబలి, కుంబవలి,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజలను మెంటా సాంబశివరావు-లక్ష్మీ సుజాత,కోట వెంకట నాగరాజన్-లక్ష్మీరేఖ,చన్నా వెంకట ఉమామహేశ్వరరావు- ధనలక్ష్మి, కూరాళ్ళ రవికుమార్- నాగసైదేశ్వరి,ఆలపాటి సురేంద్ర- ఉషారాణి దంపతులునిర్వహించారు. అనంతరం రథోత్సవం ప్రారంభమైంది. ముందుగా శ్రీశైవక్షేత్ర పీఠాధిపతులు పరమపూజ్య శ్రీశ్రీశ్రీ శివ స్వామీజీ, మరియు రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబులు రథం ముందు పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించారు. ఆనందబాబు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,రథం వద్దకు వచ్చి మోకును చేతబట్టి భక్తులతోపాటు రథాన్ని ముందుకు లాగారు.ఊరేగింపు ఆద్యంతం నవదుర్గల పవిత్ర వేషధారణ,భాజా భజంత్రీలు,పురందరదాస భజనలు, కోలాటములు,డిజె సౌండ్స్,బాణసంచాలతో రథోత్సవం పురవీధులలో నిర్వహించారు. అనేకమంది భక్తులు, మహిళలు వాసవీ మాతకు మొక్కుబడులను చెల్లించుకున్నారు.రాత్రి 8 గంటలకు దేవస్థానంలో అమ్మవారి అన్న సమారాధనను వచ్చిన భక్తులందరికీ నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా తదితర కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# ఘనంగా వాసవి అమ్మవారి జయంతి వేడుకలు





కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. పరిమి పవన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు ,మహిళలచే కుంకుమ పూజ లు జరిపించారు.చీరాల వారిచే వాసవి కన్యకా పరమేశ్వరి గానామృతం కార్యక్రమం జరిగింది. కూనం గాయత్రి చేత భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ,వాసవి క్వీన్స్ క్లబ్ ,మండల ఆర్యవైశ్య సంఘం ,అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రవిత్ర స్మృతి పరిరక్షణ సమితి , అన్నదాన సమాజం ,ఆర్యవైశ్య నాయకులు తునుగుంట్ల లలితబాబు, తునుగుంట్ల వెంకట సుబ్బారావు ,బొల్లిశెట్టి రాంబాబు, కోడూరి చంద్ర ,తడికమళ్ల విజయకుమార్ ,మద్దుల రామకృష్ణ ,తునుగుంట్ల లక్ష్మణ్, సోమశేఖర్ ,బొమ్మిశెట్టి కిషోర్ ,భూమా వాసు ,అచ్యుత భద్రయ్య ,కోడూరి రామకృష్ణ ,కొమ్మూరి మురళీకృష్ణ ,తునుగుంట్ల రామ్మోహన్ రావు ,తునుగుంట్ల జగన్, భరత్ ,యక్కల శ్వేతా ,ఆలపాటి అనూష ,ము వ్వల రాజేశ్వరి ,పబ్బిశెట్టి సువర్చల, చేబ్రోలు విజయ లక్ష్మి ,తునుగుంట్ల విజయలక్ష్మి, నాళం అనిత పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: వెలగపూడి సచివాల యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిల్లా చెన్నయ్య కలిశారు. తన బృందంతో కలిసి పుష్ప గుచ్చం అందజేసి ప్రకాశం జిల్లాలో పలు దళితుల సమస్యలను తీసుకెళ్లారు. అనంతరం చెన్నయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కొండేపి మండలం ముప్పవరం గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన వారు బాపట్ల జిల్లా సంతమంగులూరు మండలం ఏల్చురు గ్రామానికి చెందిన మాదిగ సోదరులను 25 మందిని పొగాకు పనికి తీసుకువచ్చారు. ఒక్కో మనిషికి రూ 87,500 చొప్పున మాట్లాడుకున్నారు. పని ముగిసిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా కులం పేరుతో దూషిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. దీనిపై కొండేపి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి కూడా తీసుకెళ్లినా ఎన్నికల హడాహుడిలో పట్టించుకోలేదన్నారు. ఎన్నికల కమిషన్, డీజీపీ నోటీసులు పెట్టిన తరువాత కేసు కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఏ కష్టం వచ్చినా తాము అండగా నిలుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటరావు, మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇఎపిసెట్ ఫలితాలలో రాణించిన శ్రీ ప్రతిభ విద్యార్థులు







ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం విడుదలైన తెలంగాణ ఇఏపిసెట్ పరీక్షల ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్ధులు రాణించారు. యం.పి.సి విభాగములో వడ్లమూడి నందిని చౌదరి 3203 ర్యాంకు, రావి మహేష్ చౌదరి 3670, నందికంటి వెంకట తరుణ్ కృష్ణ 3934, ఘట్టమనేని మోహిత సాయి 4978, తోట వెంకట అవినాష్ నాయుడు 5059, పుట్లూరి గోపవర్ధన్ 5893, పిచ్చల శ్రీనివాసులు రెడ్డి 6323, కళ్ళగుంట పూజిత 6465, కసుకుర్తి ప్రణతి 8523 ర్యాంకులు సాధిం చారు. అదే విధంగా 10000 లోపు-09 మంది, 15000 లోపు 15 మంది, 20000 లోపు 23 మంది, 30000 లోపు 43 మంది, 40000 లోపు - 55 మంది, 50000 లోపు-64 మంది ర్యాంకులు సాధించినారు.అదే విధం గా బై.పి.సి విభాగంలో చెనికల హరిబాబు 3084 ర్యాం కు, బొజ్జా పూర్ణిమ 9542 ర్యాంకు సాధిం చినారు. 10640, 11432, 11887, 11963, 12418, 12527, 13201, 13425, 13908, 14899 ర్యాంకులు సాధిం చారు. అదే విధంగా 10000 లోపు -02 మంది, 15000 లోపు-06 మంది, 20000 లోపు-07 మంది, 30000 లోపు-09 మంది, 40000 లోపు 12 మంది, 50000 లోపు-14 మంది ర్యాంకులు సాధిం చినారని శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంక టేశ్వర్లు తెలియ జేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైస్ చైర్మన్ నల్లూరి సీతా రామాంజనే యులు, సి.ఇ.ఓ నల్లూరి జయ ప్రకాశ్ నారాయణ్ ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందన లు తెలి యజేశారు.

# లెక్కింపు కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరూ నిబంధనలు కచ్చితంగా అనుసరించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: మే 18 న శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల యొక్క భద్రతను పరిశీలించారు, అనంతరం జూన్ 4న జరగనున్న లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను అన్ని నియోజకవర్గాల ఆర్.ఓ లతో, పోలీస్ అధికారులతో చర్చించారు. మొదటగా స్ట్రాంగ్ రూమ్ ల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో ఏర్పాటు చేసిన పటిష్టమైన మూడంచెల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు (సిఏఎఫ్), రెండో అంచెలో ఆర్మ్‌డ్ రిజర్వ్ బలగాలు, మూడో అంచెలో స్థానిక సివిల్ పోలీసులు నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు రోజు అభ్యర్థులను కౌంటింగ్ ఏజెంట్ లను తనిఖీ చేసి పంపే విధానం, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే పద్ధతి, బ్యారికేటింగ్ ఏర్పాటు, మొబైల్ డిపాజిట్ కౌంటర్ ఏర్పాటు, మీడియా వారిని దశలవారీగా ఏ విధంగా అనుమతించాలి. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఏ విధంగా చూసుకోవాలి అనే విషయాల మీద నియోజకవర్గాల ఆర్.ఓ లకు, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు. కౌంటింగ్ రోజు కళాశాల ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది కళాశాల లోపలకి వచ్చు ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించిన తర్వాత మాత్రమే లోపలికి అనుమతించాలని, వాహనాలను కౌంటింగ్ సెంటర్ వైపు అనుమతించరాదని, వాటిని గేటు వద్దనే ఉన్న పార్కింగ్ ప్లేస్ లో పార్క్ చేసుకునే విధంగా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. కౌంటింగ్ సెంటర్ లో విధులు నిర్వహించే సిబ్బందికి, కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించడానికి వచ్చే అభ్యర్థులకు మరియు వారి ఏజెంట్లకు గుర్తింపు కార్డులను జారీ చేస్తారని తెలిపారు. కౌంటింగ్ రోజున కేవలం నియోజకవర్గాల ఆర్.ఓ లకు మాత్రమే మొబైల్ ఫోన్ లకు అనుమతి ఉంటుందని మిగిలిన వారందరు మొబైల్ ఫోన్ లను డిపాజిట్ చేసుకోవాలని, ప్రతి ఒక్క వ్యక్తిని క్షుణ్ణంగా గేటు వద్దనే తనిఖీ చేయాలని అంతేకాకుండా కౌంటింగ్ సెంటర్ లోపలికి వెళ్ళేటప్పుడు కూడా మరొకసారి తనిఖీ చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టంగా ఏర్పాటుచేసిన మూడంచెల భద్రతలో విధులు నిర్వహించే కేంద్ర సాయుధ బలగాలు, ఆర్మ్‌డ్ రిజర్వ్, సివిల్ పోలీస్ బలగాలు 24 గంటలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, డి.అర్.ఓ సత్తి బాబు,రేపల్లె డిఎస్పీ టి.మురళీకృష్ణ, అన్ని నియోజకవర్గాల ఆర్.ఓ లు, ఇతర పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టమైన భద్రత





ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా ఏర్పాట్లను, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లును శనివారం రాత్రి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పరిశీలించారు. ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీసెగ్మెంట్స్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఫ్లడ్ లైట్స్ ఏర్పాటుతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్‌లను పరిశీలించడంతో పాటు సంబంధిత రిజిస్టర్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, ఎస్.పి గరుడ్ సుమిత్ సునీల్ సంతకం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి వెంట జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా బ్రహ్మం గారి ఆరాధన వేడుకలు

- రాజంపల్లిలో 2.50 లక్షలతో షెడ్డు ఎర్పాటు చేసిన వజ్జా శ్రీనివాస్
- ఆరాధనలో మాజీ ఎమెల్యే పాపారావు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో శ్రీ పోతులూరి వీర బ్రాహ్మహేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవంను భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాజంపల్లిలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి రాజంపల్లి గ్రామ ప్రజలు పొంగల్లు సమర్పించారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. గుడి ప్రాంగణంలో మాజీ సర్పంచ్ వజ్జా నారాయణమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 2 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన రేకులు షెడ్డును దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు ప్రారంభించారు. వజ్జా నారాయణమ్మ కుటుంబ సభ్యులను అభినందించారు. ఉన్నతమైన సిఏగా పనిచేస్తూ జన్మ భూమిపై ఉన్నా మమకారంతో వజ్జా శ్రీనివాస్ దేవాలయ షెడ్డు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బోట్ల పాలెం, త్రిపుర సుందరి పురం, దర్శి పట్టణంలో బ్రహ్మం గారి ఆరాధన వేడుకలను భక్తులు వైభావంగా నిర్వహించారు. ఆరాధన సందర్భంగా దేవాలయాలోను విద్యుత్ దీపాలతో శోభాయమానం గా అలకరించారు. దేవాలయంల వద్ద నిర్వాహకులు సంస్కృతిక కార్యక్రమంలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి ఫణిదపు చినవెంకట రామయ్య, వజ్జా శ్రీనివాస రావు, ఫణిదెపు కోటేశ్వర రావు, యెనుగంటి వెంకట రావు, తోట వెంకటేశ్వర్లు, పలువురు కమిటీ పెద్దలు పాపారావుని ఘనంగా సన్మానించారు.

# ఒప్పందంపై సంతకం

**క్విస్‌సెట్ దక్షిణ కొరియాలోని క్యుంగ్‌డాంగ్ యూనివర్శిటీ గ్లోబల్‌తో ల్యాండ్‌మార్క్ అవగాహన**





ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (క్విస్‌సెట్) దక్షిణ కొరియాలోని క్యుంగ్‌డాంగ్ యూనివర్శిటీ గ్లోబల్‌తో అవగాహన ఒప్పందం (యంఓయు) కుదుర్చుకున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉంది. ఈ ముఖ్యమైన భాగస్వామ్యం సమగ్ర సహకారం ద్వారా విద్యా, పరిశోధన అవకాశాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. క్యుంగ్‌డాంగ్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ జాన్ క్యులీ, క్విస్ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ ఎన్.సూర్య కళ్యాణ్ చక్రవర్తి ఈ ఎంఓయు)పై అధికారికంగా సంతకం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ అసోసియేట్ డీన్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హెడ్ డాక్టర్ నూర్ ఆలం ఎండి, కొరియన్ యూనివర్సిటీ అడ్మిషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ జూలియా జంగ్, ప్రిన్సిపల్ క్విస్ సెట్ డాక్టర్ వైవి హనుమంత రావు, డైరెక్టర్ డిపిఎస్‌ఆర్ డాక్టర్ బివి సుబ్బారావు, డైరెక్టర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ ఫారిన్ అఫైర్స్ డాక్టర్ జాఫర్ అలీ ఇబ్రహీం ఎస్, డిప్యూటీ డైరెక్టర్లు, డీన్లు, విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ ఎంఓయు దీని కోసం వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను వివరిస్తుంది. స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లు రెండు సంస్థల విద్యార్థులకు అంతర్జాతీయ ఎక్స్‌పోజర్, క్రాస్-కల్చరల్ లెర్నింగ్ అనుభవాలను సులభతరం చేయడం, ఫ్యాకల్టీ ఎక్స్ఛేం జ్ బోధన, పరిశోధన అవకాశాల ద్వారా విద్యా, వృత్తిప ́రమైన అభివృద్ధిని ప్రోత్సహించడం, పరిశోధన సహకా రాలు వివిధ రంగాలలో ఆవిష్కరణలు, పురోగమ నాలను నడపడానికి జాయింట్ రీసెర్చ్ ప్రాజెక్ట్‌లలో పాల్గొనడం. గ్రాంట్లు, పేటెంట్లు, పరిశోధన గ్రాంట్లు పొందడం, సంచలనాత్మక పరిశోధన, దాని వాణిజ్యీక రణకు మద్దతుగా పేటెంట్లను అభివృద్ధి చేయడంలో సహకరించడం, డా.జాన్ క్యులీ ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, ‘ఈ సహకారం విద్యా, పరిశోధనా నైపుణ్యం కొత్త శకాన్ని సూచిస్తుంది. కలిసి పనిచేయడం ద్వారా, మేము మా విద్యార్థులకు, అధ్యాపకులకు వారి పరిధులను విస్తరించడానికి మరియు గణనీయమైన సహకారాన్ని అందించడానికి ప్రత్యేక అవకాశాలను అందించగలము. ప్రపంచ జ్ఞానం.” డాక్టర్ ఎన్.సూర్య కళ్యాణ్ చక్రవర్తి ఇలా వ్యాఖ్యానించారు, “క్యుంగ్‌డాంగ్ యూనివర్శిటీ గ్లోబల్‌తో చేతులు కలపడానికి మేము సంతోషిస్తున్నాము. అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికి, మా విద్యార్థులు, అధ్యాపకులకు విద్యా అనుభవాన్ని పెంపొందించడానికి మా నిబద్ధతతో ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ఫలవంతమైన ఫలితాల కోసం మేము ఎదురుచూస్తున్నాము. తీసుకుని వస్తా.” క్విస్ సెట్, క్యుంగ్‌డాంగ్ యూనివర్శిటీ గ్లోబల్ మధ్య భాగస్వామ్యం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్, గ్లోబల్ ఎంగేజ్‌మెంట్‌కు పరస్పర నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ సహకారం ద్వారా, రెండు సంస్థలు ఉన్నత విద్య, పరిశోధనలలో కొత్త బెంచ్ మార్క్‌లను ఏర్పరచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. వారి తక్షణ విద్యాసంస్థలకు మాత్రమే కాకుండా విస్తృత ప్రపం చ సమాజానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.